# 9న జిల్లాలో లోక్ అదాలత్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
కేసుల రాజీ కుదుర్చుకునేందుకు 9వ తేదిన జిల్లాలోని కోర్టులలో న్యాయ శాఖ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కక్షిదారులు ఎవరైనా తమ కేసుల రాజీ కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీ కోటిరెడ్డి ఒ ప్రకటనలో మాట్లాడుతూ.... 9వ తేదిన జిల్లాలోని అన్ని కోర్టులలో న్యాయ వ్యవస్థ అధికారుల ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నవారు రాజీ కావాలి అనుకుంటే తమ స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గమని కేసులలో రాజీ అవ్వాలనుకున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త




జెసిబిలో విద్యార్థులను తరలిస్తున్న దృశ్యం

# మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ జనరల్‌కా, బిసికా?

-కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత.. -హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు కాంగ్రెస్ టికెట్ల కోసం విశ్వప్రయత్నం
-పార్టీ కోసం పనిచేశాం..ప్రజల్లోనే ఉంటున్నాం -మళ్లీ తెరపైకి మైనంపల్లి సన్నిహితుడు నక్క ప్రభాకర్‌గౌడ్..?
-వీరితో పాటు మరో నలుగురు కూడా టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న వైనం



టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి



టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్)



మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
మేడ్చల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయటానికి ఈ సారి కాంగ్రెస్ టికెట్ జనరల్‌కు దక్కుతుందా లేక బిసికి దక్కుతుందా అనే విషయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగ మారింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు మాత్రం జనరల్‌కు వచ్చినా, బిసికి టికెట్ వచ్చినా కలిసి పని చేస్తామని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ తోటకూర వజ్రేశ్ యాదవ్ (జంగయ్యయాదవ్)లు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఇరువురు కూడ విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ జనరల్‌కు కేటాయిస్తే హరివర్ధన్‌రెడ్డికి, బిసికి కేటాయిస్తే వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్)కు దక్కుతుందన్న విశ్వాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉన్నారు. అయితే మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ టికెట్ కోసం వీరితో పాటు మరో నలుగురు కాంగ్రెస్ నాయకులు ఆర్.మల్లేశ్‌గౌడ్, పి.మహిపాల్‌రెడ్డి, పి.బాలేశ్, జి.రవిలు కూడ టిపిసిసి గాంధీభవన్‌లో ధరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇదీ ఇలా ఉండగ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి సన్నిహితుడు మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ (స్థానికుడు) కూడ మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మల్కాజ్‌గిరి లేదా కుత్బుల్లాపూర్, మెదక్, మేడ్చల్ టికెట్స్ వారు మూడు కాంగ్రెస్ టికెట్స్ ఆశిస్తున్నట్లు అధిష్టానంతో చర్చలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మీడియా మాధ్యమాల్లో మేడ్చల్ నుంచి నక్క ప్రభాకర్‌గౌడ్ పేరు కూడ జోరుగా ప్రచారం జరుగుతుండటంతో మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందనే విషయం చర్చనీయాంశంగ మారుతుంది. అయితే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ జనరల్‌కే దక్కుతుందని, మేడ్చల్ జనరల్ కేటగిరి నాయకులకే పార్టీ టికెట్ కేటాయిస్తుందని, మేడ్చల్ అంటేనే జనరల్ స్థానం అని కాంగ్రెస్ అధిష్టానం పార్టీ మేడ్చల్ నుంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేయటానికి జనరల్‌కు కేటాయిస్తుందన్న పూర్తి నమ్మకంలో హరివర్ధన్‌రెడ్డి ధీమాలో ఉన్నారు. గతంలో ఓ సారి మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ హరివర్ధన్‌రెడ్డి పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగింది. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ జనరల్ కింద తనకే దక్కుతుందన్న ధీమాలో సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఉండి టికెట్ కోసం ఎదురుచూస్తున్నారు. అదే విధంగ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఈ సారి బిసిలకు దక్కుతుందని, తనకే దక్కుతుందన్న నమ్మకంలో తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఉన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ బిసిలకు 34శాతం టికెట్లు ఖరారు చేస్తుందని తనకే దక్కుతుందన్న విశ్వాసంలో వజ్రేశ్ యాదవ్ ధీమాలో ఉన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ (జంగయ్యయాదవ్) గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఓ పర్యాయం, మరో పర్యాయంలో తెలుగుదేశం పార్టీ నుంచి మేడ్చల్ టికెట్‌లు పొంది పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగింది. అయితే వీరు ఇద్దరు కూడ స్థానికులుగా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన వారు కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగ మూడు సార్లు కెఎల్‌ఆర్ మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ పొంది ఓ సారి ఎమ్మెల్యేగా గెలుపొందగ, ఆ తరువాత రెండు సార్లు పోటీ చేసి ఓటమిని చవిచూడటం జరిగింది. అయితే గతంలో స్థానికేతరులకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని, ఈ సారి స్థానికులకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరటంతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలో హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల్లో ఉండటం చూస్తున్న సంగతి తెలిసిందే. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు వీరు ఇద్దరు కూడ అండగ ఉంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వహించటం పాల్గొంటున్న సంగతి తెలిసిందే. మేడ్చల్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం లోలోపల రెండు వర్గాలుగ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వచ్చేసరికి హరివర్ధన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు కలిసి పనిచేస్తుండటం జరుగుతుంది. అయితే ఇప్పటికే మేడ్చల్ నుంచి బిఆర్‌ఎస్ టికెట్ ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డికి అధికారికంగ ఆ పార్టీ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ మాత్రం మంత్రి మల్లారెడ్డిని అన్ని విధాలుగ ఎదుర్కొనటానికి ధీటైన నాయకునికి, గెలిచే సత్తా ఉన్న నాయకునికి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తుంది. తనకే దక్కుతుందన్న ధీమాలో ఆ ఇరువురు నాయకులు ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. త్వరలోనే మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేసి టికెట్ ఖరారు చేయవచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. అయితే రాష్ట్రంలో ఉదారణగ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ విషయంపై టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి కూడ ఆ ఇరువురు నాయకులు ఉంటే ఒకరికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, మరొకరికి ఎమ్మెల్సీగ అవకాశం కల్పించటం జరుగుతుందని కూడ పేర్కొనటం జరిగింది. ఏది ఏమైనా మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఇరువురిలో ఎవరికి దక్కుతుందో, ఎవరు సాధించుకుంటారో తెలియాల్సి ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగ మారింది. అందరి దృష్టి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఎదురు చూపుల్లో పార్టీ నాయకులు పడ్డారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చినా వారికి పనిచేస్తామని స్పష్టం చేయటం జరుగుతుంది. అయితే గత రెండు రోజుల నుంచి మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్‌ను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సన్నిహితుడు, మేడ్చల్ నియోజకవర్గ (బిఆర్‌ఎస్ అసంతృప్తి వర్గం) నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్లు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో మైనంపల్లితో పాటు చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మేడ్చల్ నుంచి గతంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడటం జరిగింది. పలువురు కాంగ్రెస్ నాయకులు కూడ స్థానికునిగా నక్క ప్రభాకర్‌గౌడ్‌ను పోటీకి మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ తీసుకోవాలని కోరుకుంటున్నట్లుగా నాయకుల నుంచి విశ్వసనీయ సమాచారం. ఆ తరువాత గత ఎన్నికల్లో మే డ్చల్ నుంచి బిఎస్‌పి అభ్యర్థిగా కూడ పోటీ చేసిన సంగతి తెలిసిందే. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఈ సారి ఉత్కంఠత భరితంగ, సందిగ్దంగ మారుతుం దని, మరీ ఇంతకీ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనన్న విషయం చర్చనీయాంశంగ మారింది.

# జిల్లాలో జోరువాన

-నీట మునిగిన మైసమ్మగూడ ..హాస్టల్లోకి వచ్చి చేరిన నీరు -విద్యార్థులను తరలించిన అధికారులు
-గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

**మేడ్చల్, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త :**
రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మంగళవారం తెల్లవారు జామున బారీగా కురిసిన వానకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మైసమ్మగూడకు నీట మునిగింది. గ్రామంలోని కోమటి కుంట అలుగు పారడంతో వచ్చిన నీరు పైపుల గుండ వెళ్లకపోవడంతో కాలనీలు నీటి మునిగి చెరువును తలపించాయి. నీటి కాలువ సమీపంలో అక్రమంగా వెలసిన ప్రైవేట్ హాస్టళ్ల నీట మునిగి పార్కింగ్ ప్రాంతాలతో పాటు ఒక ఫ్లోర్ భాగం నీటిలో మునిగిపోయాయి. సుమారు 14 హాస్టల్ భవణాలు నీట మునగడంతో పెద్ద ప్రమాదంగా మారింది. వాటిల్లో దాదాపు రెండు వేల మంది విద్యార్థులు ఉండగా వారు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు తెల్లవారగానె హుటాహుటిన గ్రామానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ముందుగా నిలిచిన నీటిని జెసిబి సహాయంతో పారే విదంగా చర్యలు తీసుకున్నారు. ప్రమాదంలో హాస్టల్ భవణాలు పెద్ద ఎత్తున వచ్చి చేరిన నీటితో గ్రామంలోని బహుళ అంతస్థుల హాస్టళ్ల ప్రమాదకరంగా మారాయి. అందులో ఉన్న విద్యార్థులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ ఉంటూ సహాయం చేయాలని కేకలు వేస్తూ వేడుకున్నారు. అక్కడి చేరుకు న్న అధికారులు, పాలకులు మున్సిపల్ ట్రాక్టర్లను, జెసిబిని ఏర్పాటు చేసి వాటిల్లో విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. తరలింపు సమయంలో కూడ విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ ఎనాడు ప్రయాణించని ట్రాక్టర్లల్లో వెళ్లారు. ముఖ్యంగా విద్యార్థునీలు తీవ్ర భయాందోళనతో భవణాలు నుండి బయటకు వచ్చారు. అదే విదంగా అరచేతిలో ప్రాణం పెట్టుకుని విద్యార్థులు జెసిబి బొక్కెనలో కూర్చుని వచ్చారు. ఉదయం నుంచి మద్యాహ్నం వరకు సహయక చర్యలు చేపట్టి విద్యార్థులను హాస్టళ్ల నుండి తరలించి వారిని భోజన వసతి కల్పించారు. గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించి సహయ చర్యలనుపర్యవేక్షించారు. ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సదర్భంగా అధికారులను ఆదేశించారు.



మున్సిపల్ ట్రాక్టర్లల్లో విద్యార్థులను తరలిస్తున్న అధికారులు



మైసమ్మగూడలో సహాయక చర్యలను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియో జకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిష నర్ రాములు, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, పెంటయ్య, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : మంత్రి మహేందర్‌రెడ్డి

**వికారాబాద్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గ నుల, భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని 75 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎందరో గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ ఉపాధ్యాయులదేనన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, గత తొమ్మిది ఏళ్ల కాలంలో రాష్ట్రంలో విద్యాబివృద్ధికి ప్రభుత్వం లక్షా 87 వేల కోట్ల నిధులను ఖర్చు చేసిందని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థుల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలను స్థాపించి 12 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం బాధ్యతగా తీసుకొని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు మంచి విద్యను అందిస్తూనే విద్యార్థులు నైతిక విలువలు పాటించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని కలెక్టర్ తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో ముందుకు సాగాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. దేశంలోని సంస్కృతి సాంప్రదాయాలకు భిన్నంగా పాశ్చాత్య ధోరణి కనిపిస్తుందని, చెడుకు దూరంగా సమాజంలో విలువలతో కూడిన జీవనాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లల భవిష్యత్తు చాలా ముఖ్యమని, వారిలో ఆ నమ్మకానికి కలిగించేలా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థను ముందుకు సాగేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో తోటి వారితో మంచిగా మెలిగేలా ఉండాలని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షణా, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సహకారంతో 5.51 లక్షల వ్యయంతో 192 మంది దివ్యాంగ విద్యార్థులకు 278 ఉచిత ఉపకరణాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ అమిత్ నారాయణ్, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్, ఎంపీపీ చంద్రకళ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందకున్న ఉపాధ్యాయులతో మంత్రి మహేందర్ రెడ్డి,కలెక్టర్ ,తదితరులు

# దంచికొట్టిన వర్షాలు.. స్థంబించిన జనజీవనం

-భారీ వర్షాలతో ఇళ్లకే పరిమితమైన ప్రజలు
-అనేక ప్రాంతాలో వరుదనీటతో గంటల కొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం
-జంట జలాశయాల్లోకి చేరుతున్న వరద నీరు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ గేట్ల ఎత్తివేత మూసీలోకి వరదనీరు



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్ సెప్టెబంర్ 5(ప్రభాతవార్త)**
భారీ వర్షాల కారణంగా రాష్ట్ర రాజధాని చుట్టుగల శివారు ప్రాంతాలన్ని వర్షం నీటితో నిండి పోవడంతో ప్రధాన రహధారులు జలదిగ్బంధముతో నిండి పోవడం స్థానికంగా మంగళవారం పలు రోడ్లు ఎక్కడికక్కడే వాహనాలతోనిలిచి పోవడం, గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్నా వర్షాలకు శివారు కలనీలన్ని వరుద నీటితో నిండి పోయి, ఆయా బస్తీవాసులు అనేక ఇక్కట్ల పాలవుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మేడ్చెల్, వికారబాద్, రంగారెడ్డి జిల్లాలోని పలు నియోజక వర్గాల వారిగా కురిసిన భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా అస్థవ్యస్థంగా మారింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు పూర్తిగా వరుద నీరుతో నిండి పోవడంతో ఇళ్లలోని ప్రజలు బయటకు వెళ్లకుండా రోజంత ఇళ్లలోనే ఉండిపోయ్యారు. ఉరుములు మెరుపులతో దంచికొట్టిన వానలతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కోన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకర్గంలోని పలు మున్సిపాల్టీలు, కార్పోరేషన్లలోని ప్రధాన బస్తీలో వరుదనీటి నిండి పోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఒక సారిగా హల్ చల్‌గా మారుతున్నాయి. మీర్‌పేట్, జిల్లేలగూడ, బడంగ్‌పేట సరూర్‌నగర్ ప్రాంతాలోని చెరువులు కుంటల్లోకి కూడా వరుద నీరు పెద్ద మొత్తంలో రావడంతో నిండుకుండలగా మారుతున్నాయి. మరి కొన్ని చెరువులోకి ఇంక వరుద నీరు చేరుకుంటుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శివరాంపల్లి పరిసర ప్రాంతాలన్ని వర్షం తాకిడికి ప్రధాన రోడ్లు పూర్తిగా రాకపోకలకు అటంకంగామారాయి. అత్తాపూర్, నెక్లస్ రోడ్డు మార్గంలోని పలు చోట్ల వరుదనీరు ట్రాఫిక్ అంతరాయం కలిగించాయి. దీంతో పలురోడ్లపై వాహనాలు నిలిచిపోవడం కనిపించాయి. కాలనీలోకి వరుద నీరు భారీగా చేరుకోవడంతో స్థానికంగా బస్తీలో నివసించే ప్రజలు మంగళవారం ఇళ్లకే పరిమితమయారు. నగరశివారులోని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలోకి భారీగా వరుద నీరు చేరుకోవడంతో జంట జలాశయాలనుంచి దిగవలోని మూసి నదిలోకి ప్రధాన గేట్ల ద్వారా నీరును దిగువకు వదిలారు. మంగళవారం శివారంపల్లిలో 14 సెంటిమీటర్లు వర్షాపాతం నమోదైంది. ఇక శంషాబాద్ మున్సిపాల్టీలో కూడా వరుణుడు ఒక సారిగా తమ ప్రతాపాన్ని చూపారు. ఎక్కడ చూసిన వరదలతో కూడిన వాగులు వంకలు నిండిపోయి కనిపించాయి. గత రెండు రోజలుగా వరసగా కురుస్తున్నా వర్షాల వల్ల పలు కాలనీల్లో నివసిస్తున్నా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్‌శాఖ, పోలీసు శాఖల అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లల పట్ల తమ కుటుంభ సభ్యులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచనలు చేస్తున్నారు. నగరంలో 4 సంవత్సరాల మిథున్ అనే బాలుడు వర్షాలకు మరణించడంతో విషాదచాయలు అలుముకున్నాయి. ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలు తమ పిల్లల విషయంలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రతలు చేపట్టాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురియనున్నందునా జిల్లా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్కడ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన స్థానికంగా ఆయా బస్తీల వాసులు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని జిల్లా అధికారులు కోరుతున్నారు.



## ఐరన్ కంపెనీలో బ్లాస్టింగ్

-ముగ్గురు కార్మికులకు గాయాలు

**కొందుర్గు, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :**
ప్రమాదవశాత్తు బట్టి బ్లాస్టింగ్ కావడంతో ముగ్గురు కార్మికులకు గాయాలు అయిన సంఘటన కొందుర్గు శివారులోని స్కాన్ ఐరన్ పరిశ్రమలో జరిగింది. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఐరన్ కంపెనీలో ఇనుమును కరిగిస్తున్న బట్టి పేలడంతో అక్కడ పనిచేస్తున్న బీహార్, ఉత్తర ప్రదేశ్‌లకు చెందిన కార్మికులు రవికుమార్ రాజు, లాలూబాబులు అనే కార్మికులకు గాయాలు కాగా వెంటనే వారిని షాద్‌నగర్‌లో ని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతున్నారని ఎలాంటి ప్రాణ భయం లేదని కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాస్ వివ రించారు. సమీపంలో ఉన్న ఒక లారీ క్యాబిన్ పూర్తిగా ఖాళీపోయింది. మరో రెండు లారీలు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు. సంఘటన స్థలాన్ని ఎస్సై కృష్ణ వచ్చి పరిశీలించి వెళ్లారు.

## రహదారిపై గుంతలు ..వాహనదారుల తిప్పలు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ పట్టణంలో పాత జాతీయ రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. పట్టణంలో రహదారిపై వర్షాలకు పలు చోట్ల గుంతలు ఏర్పడి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రోడ్లు, భవనాలు, మున్సిపల్‌శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేవంతెన కోసం పిల్లర్లు నిర్మించిన స్థలంలో రహదారి పూర్తిగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈరహదారిపై ఆర్టీసీ బస్సులు, కళాశాల, పాఠశాల బస్సులు, ఇసుక లారీలు, ఇంధన ట్యాంకులు, సరుకులోడుతో వెళ్లే భారీ వాహనాలు వెళ్తుంటాయి. రహదారి నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. రాత్రి పూట గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలపావుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు



**మహేశ్వరం సెప్టెంబర్ 5(ప్రభాతార్త)**
తుక్కుగూడ మున్సిపాల్టీ పరిధిలోని సర్దార్‌నగర్, రావిర్యాల గ్రామాల మధ్య నెలకొన్న సూర్యగిరిఎల్లమ్మ దేవతకు బోనాల మొక్కుబడులు చెల్లించారు. మంగళవారం జరిగిన ఈ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండగగా నిర్వహించారు. అమ్మ వారికి ప్రతియేటా జరుగుతున్న ఈ బోనాల ఉత్సవాల్లో స్థానికంగా కొంగర రావిర్యాల, సర్దార్‌నగర్, తుక్కుగూడ, మంఖాల్ గ్రామాలతోపాటు స్థానికంగా మున్సిపాల్టీలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద మొత్తంలో తరలివచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి ఆలయం వద్ద వేలాదిమంది భక్తులు భారీగా పాల్గొన్నారు. అమ్మవారికి రావిర్యాల గ్రామాల నుంచి పెద్దఎత్తున ఊరేగింపుగా బోనాలతో వచ్చిన గ్రామ ప్రజలు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు పి సబితాఇంద్రారెడ్డి సాయంత్రం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో మంత్రి దేవాలయ కమిటి సభ్యులు మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగామంత్రి మట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆమే తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండాలని ఆమే అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యగిరిఎల్లమ్మ కమిటి చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, డైరక్టర్లు జ్యోతి, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింగ్‌గౌడ్, ఘటాల ఊరేగింపు నిర్వహణ సాగించిన నాగేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మధు, వైస్ చైర్మన్ బి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు జెల్లల లక్ష్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రెడ్డి గళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిపల్లి ప్రభుత్వ భూమిలో గుడిసెల తొలగింపు

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
ఉప్పరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో స్థానికేతరులు విచ్చేసి గుడిసెలు వేసి కబ్జాలు చేయటంతో స్థానికులు, ఉప్పరిపల్లి గ్రామస్థుల ఆందోళనతో ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించి పోలీసు బందోబస్తుతో మంగళవారం ఉదయం ఆ గుడిసెలను, కబ్జాలను తొలగించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధి లోని ఉప్పరిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిలో స్థానికేతరులు విచ్చేసి శనివారం అర్థరాత్రి నుంచి 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం వరకు కబ్జాలు చేసి గుడిసెలు కర్రలతో వేయటం జరిగింది. మం గళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు శామీర్‌పేట తహసీల్దార్, గిర్దావర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొని పోలీసుల సహకారంతో వాటిని పూర్తిగ తొలగించారు. అయితే ఈ ప్రభుత్వ భూమిలో ఉప్పరిపల్లి గ్రామ పేదలకు గతంలో ఉన్న ప్రభుత్వం ఇళ్లపట్టాలు ఇవ్వటం జరిగింది. అయితే ఈ స్థలాల పక్క నుంచే ఓఆర్‌ఆర్ రోడ్డు రావటంతో కొంత వరకు ఆటంకంగ మారింది. ఉప్పరిపల్లి గ్రామ స్థానికులకు ఇళ్లస్థలాలు పట్టాలు ఇచ్చిన భూమిలోనే స్థానికేతరులు విచ్చేసి గుడిసెలు ఈ ఆది వారం వేయటంతో ఈ సమాచారం అందుకున్న ఉప్పరిపల్లి గ్రామస్థులు వారిని అడ్డుకోవటానికి ఆ స్థలానికి వెళ్లగ స్థానికులను గుడిసెలు వేసిన స్థానికేతరులు కర్రలతో దాడులు, దౌర్జన్యాలు చేశారని అన్నారు. దీంతో ఉద్రిక్తతకు దారి తీసింది. కొన్ని గంటల పాటు ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు పలువురు నాయకులు సమాచారం అందించినట్లు, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసినా, కబ్జాలు చేసినా సహించేది లేదని వాటిని తొలగిస్తామని రెవెన్యూ అధికారులుగ బాధ్యత తీసుకుంటామని ఆదివారం అదే రోజున హామీ ఇవ్వటం జరిగింది. అయినప్పటికీ గుడిసెలు వేయటం కొనసాగటంతో ఉప్పరిపల్లి గ్రామస్థులు రాజీవ్‌రహదారిన రాస్తారోకోకు వెళ్లటంతో పోలీసులు అడ్డుకున్నారు. రెవెన్యూ అధికా రులకు సమాచారం ఇచ్చినట్లు సోమవారం వరకు వేచి చూడాలని కోరటంతో వారు రాస్తారోకోను విరమించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ సందర్శించి గుడిసెలు వేసి కబ్జాలు చేసిన వాటిని పరిశీలించి మంగళవారం రోజున పోలీసుబందోబస్తు ఏర్పాటు చేసి వాటిని తొలగిస్తామని స్థానికులకు హామీ ఇవ్వటం జరిగింది. దీంతో చెప్పిన విధంగానే మం గళవారం రెవెన్యూ అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తుతో విచ్చేసి కబ్జాలు చేసి గుడిసెలు వేసిన వాటిని పూర్తిగ తొలగించినట్లు శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ వివరించా రు. గుడిసెలు వేసిన కర్రలను, ప్లాస్టిక్‌షెల్టర్ పేపర్స్‌ను టెంట్లు వాటిని పూర్తిగ తొలగించారు. గుడిసెల కోసం వాడిన కర్రలను మండల తహసీల్దార్ కార్యాలయంకు తరలించారు. అయితే ఈ గుడిసె లు వేయించిన కె.అశోక్ అనే వ్యక్తిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మంగళవారం ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు పోలీసుబందోబస్తుతో విచ్చేసి సర్వీస్ రోడ్డున ఇరువైపుల పికెటింగ్ ఏర్పాటు చేసి కబ్జాలు చేసిన గుడిసెలను, కబ్జాలను పూర్తిగ రెవెన్యూ అధికారులు, సిబ్బంది తొలగించటంతో ఉప్పరిపల్లి గ్రామస్థులు ఊపరిపీల్చుకున్నారు. ఉప్ప రిపల్లి గ్రామపేదలకు గతంలో ప్రభుత్వం ఇళ్లపట్టాలు ఇచ్చిన విధంగ స్థానికులకు ఈ ప్రభుత్వ భూ మిలో ఇళ్లపట్టాలు ఉన్న వారికి పొజిషన్ చూపాలని ప్రభుత్వాన్ని కోరటం జరుగుతుందని ఆ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పలువురు పేర్కొన్నారు.



ఉప్పరిపల్లిలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగ స్థానికేతరులు కబ్జాలు చేసి గుడిసెలు వేయటంతో వాటిని తొలగించిన తహసీల్దార్ సత్యనారాయణ, గిర్దావర్ కుమార్,

# నాడు సక్రమమైంది... నేడు అక్రమమైందా?

**-పెంజర్ల రైతుల భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల వింత ధోరణి**
**-అజ్ఞాతవాసి సూచన మేరకు ఆగిన రిజిస్ట్రేషన్**
**-ఉదయం నుంచి ఎదురుచూస్తున్న రైతులు**
**-ఎటు తేల్చకుండా వెళ్లిపోయిన తహసీల్దార్**



రిజిస్ట్రేషన్ జరపకపోవడంతో ఆందోళనతో ఎదురుచూస్తున్న మహిళా రైతులు

**కొత్తూర్, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన ఓ రైతు తన అవసరాల నిమిత్తం తమ భూమిని అమ్మకానికి పెట్టాడు. ఈ క్రమంలో కొనుగోలుదారుడు అమ్మకందారుడికి మధ్య ఒప్పందం కుదిరింది. అనంతరం ధరణిలో స్లాట్‌బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్‌కు సిద్ధమయ్యారు. కానీ తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసేందుకు నిరాకరించారు. దీంతో పొలాన్ని విక్రయిస్తున్న రైతులు తహసీల్దార్‌ను దీనికి కారణం ఏంటని ప్రశ్నించగా సంబంధిత సర్వే నెంబర్‌పై కొన్ని ఫిర్యాదులు అందే అవకాశం ఉందని ఆ ఫిర్యాదు ప్రతి అందిన తర్వాత సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు. దీంతో కంగుతిన్న రైతులు ఎవరో అజ్ఞాతవాసి ఎలాంటి ఆధారం లేకుండా నోటి మాటగా చెబితే రిజిస్ట్రేషన్లు ఆపవచ్చా.. .అని ప్రశ్నించారు. దీంతో తహసీల్దార్ తనకు ఇతర పనులు ఉన్నాయని కార్యాలయం నుంచి వెళ్లిపోయారు.

**రైతులు తెలిపిన వివరాల ప్రకారం....**
మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో గల ఒక సర్వే నెంబర్ వ్యవసాయ పొలం యాజమాన్య హక్కుల తరహాపై గతంలో కొన్ని అభ్యంతరాలు వెల్లువెత్తాయి. అయిన అప్పటి రెవెన్యూ అధికారులు అంతా సక్రమంగానే ఉన్నాయని, ఒక్కసారి స్లాట్ బుక్ అయితే ఆపడానికి వీలులేదంటూ రాత్రి 9గంటల సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. అప్పట్లో ఈ సంఘటన పెద్ద దుమారం రేపింది. అయితే ఏదో విధంగా సదరు వ్యవసాయ పొలం యొక్క యాజమాన్య హక్కుల మార్పిడి నిర్విఘ్నంగా జరిగిపోయింది కానీ ప్రస్తుతం ఇదే సర్వే నెంబర్‌పై భూములను అమ్ముకునేందుకు స్లాట్ బుక్ చేసుకున్న రైతులు రిజిస్ట్రేషన్‌కి వెళితే ఎవరో అజ్ఞాత వ్యక్తి గౌరవ న్యాయస్థానం నుంచి ఏదో కాపీ తెస్తున్నారని, అప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయకూడదని అతను కోరారని చెబుతూ తహసీల్దార్ రిజిస్ట్రేషన్ నిరాకరించినట్లు సదరు రైతులు తెలిపారు. ఏది ఏమైనా సంబంధిత సర్వే నెంబర్‌పై అభ్యంతరాలు ఉంటే గౌరవ న్యాయస్థానం నుంచి లేఖ తహసీల్దార్‌కు అందిన తర్వాతనే ఆమె పై విధంగా స్పందించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఆ అజ్ఞాతవాసి ఎవరు....? అతని వెలిబుచ్చిన అభ్యంతరం ఏంటి....? అనేదానిపైన సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు అర్ధరాత్రి వరకు రిజిస్ట్రేషన్ చేసేందుకు సిద్ధపడిన గత అధికారులు ఇప్పుడు కొత్తగా వచ్చిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ధరణి మాడ్యూల్ రిజిస్ట్రేషన్ల విధానంలో క్రయవిక్రయాలకు సంబంధించి అన్ని రకాల పత్రాలను ధృవీకరించుకుని ఒకసారి స్లాట్ బుకింగ్ జరిగిన తర్వాత ఏ విధమైన పరిస్థితుల్లోనూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆపేందుకు వీలు లేకున్నా సంబంధిత అధికారులు రిజిస్ట్రేషన్ జరిపేందుకు మెలికపెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలతో తీవ్ర అసహనానికి లోనైన రైతులు నాడు సక్రమమైంది. నేడు అక్రమం ఎలా అవుతుందని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. దీనిపై తహసీల్దార్‌ను మీడియా ప్రతినిధులు వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు. త

## భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


వర్షం కారణంగా రాంపల్లి చౌరస్తా వద్ద నిలిచిన వర్షం నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, సెప్టెంబరు5(ప్రభాతవార్త):**
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చౌరస్తా దగ్గర తిరిగి పరిశీలించారు. రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించడంతో పాటు వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉండటాన్ని గమనించారు. వెంటనే రహదారులకు ఇబ్బందులు కలుగకుండా నీటిని వదిలి వేసేలా చర్యలు తీసుకున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని కోరారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి అలుగు పారిన చెరువులు

**-మేడ్చల్‌లో నీట మునిగిన కాలనీలు ..ఇబ్బందులో ప్రజలు**


మేడ్చల్ పట్టణంలో నీటమునిగిన వినాయక్ నగర్ కాలనీ రోడ్డు

**మేడ్చల్, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త :**
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మంగళవారం మేడ్చల్ మండలంలోని చెరువులన్నీ పెద్ద ఎత్తున అలుగులు పారాయి. మంగళవారం తెల్లవారు జామున కురిసిన వానకు మండలంలోని రాయిలాపూర్, గౌడవెల్లి, గిర్మాపూర్ చెరువులు నిండి అలుగులు పారడంతో మునుపెన్నడూ లేని విధంగా మేడ్చల్ చెరువు అలుగు పారింది. పట్టణంలోని తుమ్మ చెరువులో నీరు వచ్చి చేరడంతో నిండు కుండలా మారింది. చెరువు అలుగు ప్రాంతం కబ్జాకు గురై నీరు వెళ్లకుండా కట్టడాలు ఉండటంతో చెరువు కింద భాగంలో ఉన్న కాలనీల ప్రజలు బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఈ చెరువు తూముల నుండి నీరు పోవడంతో వినాయకనగర్ కాలనీలో నీరు పారుతున్నది. కాళీ స్థలాలు నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. భవణాల సెల్లార్లలో నీరు వచ్చి చేరడంతో పాటు పార్కింగ్ ప్రాంతాల నుండి నీరు పారుతున్నంది. దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, పాలకులు అటువైపు కూడ కన్నెత్తి చూడకపోవడంతో కాలనీ ప్రజలు నీటిలో పనులు చక్కదిద్దుకుంటున్నారు. నిలిచిన నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీ ప్రజలు కోరుతున్నారు. . మేడ్చల్ పెద్ద చెరువుతో పాటు డబిల్‌పూర్, అత్వెల్లి, రావల్‌కోల్, పూడూర్ తదితర గ్రామాల చెరువులు అలుగులు పారాయి.

## శారదకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు


రవీంద్రభారతీలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు శారద

**మేడ్చల్, సెప్టెంబర్ 5. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వి శారధ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాద్యాయురాలుగా అవార్డు అందుకున్నారు. మంగళవారం రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు, ప్రసంసా పత్రాన్ని స్వీకరించారు. విద్యార్థులకు అందించిన విద్యా సేవకు తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని, 27 సంవత్సరాలు నిర్వహించిన వృత్తికి తగిన గౌరవం దక్కిందని ఈ సందర్భంగా శారధ తెలిపారు. అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జడ్పిటిసి ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలని సన్మానించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తమ గ్రామ పాఠశాల ఉపాధ్యాయురాలికి రావడం శ్రీరంగవరం గ్రామానికి గర్వకారణమని అన్నారు. గ్రామ ప్రజల తరపున, విద్యార్థుల తరపున ఉత్తమ ఉపాధ్యాయురాలు శారధకు దన్యవాదాలు తెలియజేశారు.

## చిన్నతుండ్లలో ఉచిత కంటి వైద్య శిబిరం


ఉచిత కంటి వైద్య శిబిరం

**యాచారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిన్నతుండ్ల గ్రామంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అ oబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పాషా నరహరి మెమోరియల్ ట్రస్టు వారి సహకారంతో శంకర కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వినోద్‌కుమార్, ఉపసర్పంచ్ రమేష్, అంబేద క్ర్ యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేష్, డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి భూషణ్, ఎన్. బుగ్గరాములు, ఎం. జంగయ్య, కె. సురేష్, ఎండి సర్వద్ధి, కె. యాదగిరి, ఎన్. రవి, యాదయ్య, ఆర్. రాజయ్య, ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఓంకారేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**యాచారం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నేడు(బుధవారం) రాత్రి 8 గంటలకు శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామికి ప్రత్యేక అభిషేకాలు, డోలారోహణం, తొట్ల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి ప్రవీణ్, పప్పు వెంకట శివకుమార్ కాశ్యపన్‌లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది..మహాగొప్పది : మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న తదితరులు


గుండ్ల పోచంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ప్రేమ్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనందుకు అవార్డు అందస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
సమాజంలో ఉపాధ్యాయ వృతి పవిత్రమైందని, మహాగొప్పదని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిషత్‌ను అందించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ జిల్లా వ్యాప్తంగ 64మంది ఉత్తమ ఉపాధ్యాయులుగ ఎంపికైనందున వారిని మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి సన్మానించి మెమోంటోలను, అవార్డులను పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మంచి చదువులు బోధించి వారికి ఉజ్వల భవిషత్‌ను అందించటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థుల భవిషత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులని అన్నారు. ఉపాధ్యాయులంటే తనకు ఎంతో గౌరవమని అలాగే సమాజంలోనూ ఎంతో ఉన్నత స్థానం గౌరవం దక్కుతుందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఇతరులకు మార్గదర్శకంగ నిలవాలన్నారు. ఉపాధ్యాయునిగా పనిచేసి ఉపరాష్ట్రపతిగ, రాష్ట్రపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాణించారని ఆయన ఆశయాలను పాటించాలన్నారు. ప్రతి ఏటా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. తల్లిదండ్రుల తరువాత గురువులకు స్థానం దక్కుతుందని, ఉపాధ్యాయ వృత్తి మహాగొప్పదన్నారు. సిఎం కెసిఆర్ విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణిస్తున్నాయని, ప్రభుత్వం అన్ని విధాలుగ సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్నారని, గురుకుల ఉపాధ్యాయులను రెగ్యులర్ చేస్తున్నారని ఇదీ ఎంతో శుభపరిణామమన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో 179పాఠశాలలకు 80కోట్ల రూపాయలు హెచ్చించి పాఠశాలలు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. జిల్లా అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందంజలో నిలుస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులను మార్గదర్శకులుగ, స్ఫూర్తిగ తీసుకుంటారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, గౌరవప్రదమమైనదన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుంటూ దానిని సాధించాలని ఉపాధ్యాయుల తోడ్పాటు ఉండాలని కోరుకుంటారని అన్నారు. జిల్లా వ్యాప్తంగ ఉత్తమ ఉపాధ్యాయులుగ ఎంపికైన వారి బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవటం గురుతర బాధ్యతలను గుర్తు తెస్తాయన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్ఫూర్తిగ ఉపాధ్యాయులు తీసుకుని విద్యార్థుల భవిషత్‌కు పునాదిగ నిలవాలన్నారు. డిఇఒ విజయకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యాభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు కృషి సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగ జిల్లా స్థాయిలో 64మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఇఒ దేవసహాయం, జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మంత్రి విస్మరించాలి

**-బిజెపి నేతలపై బీఆర్ఎస్ దాడికి ఖండన**
**-పార్టీలు మారే నాయకులకు మాట్లాడే అర్హతలేదు**
**-అర్హులకు దళితబంధు, డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి**


ఘట్‌కేసర్‌లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బిజెపి మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావు తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండల ప్రజలకు ఎన్నికల ముందు మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించారని బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో మంగళవారం ఆయన సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, శివనాయక్, శ్రీకాంత్, ప్రభంజన్‌గౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ అర్హులైన స్థానికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి నిర్వహించిన బీజేపీ నాయకులపై బీఆర్ఎస్‌పార్టీ నేతలు దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని తెలిపారు. పూటకో పార్టీ మారే నాయకులు ఎమ్మెల్యే క్యాంపాఫీస్‌లో తిష్ట వేసి ప్రభుత్వ భవనాన్ని వినియోగించుకుంటూ దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని, బిజెపి కార్యకర్తలు తలచుకుంటే మంత్రి మల్లారెడ్డి ఎక్కడ తిరుగలేరని పేర్కొన్నారు. మంత్రికి ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారికి దళితబంధు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపాఫీస్‌లో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఏ అర్హతతో సమావేశాలు నిర్వహిస్తారని ప్రభుత్వ భవనాన్ని ప్రైవేటు వ్యక్తులు ఏలా వినియోగించుకుంటారని వారు ప్రశ్నించారు. గిరిజన నాయకున్ని బూతుమాటలు తిట్టి దాడి చేసిన మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్‌పై ఎస్‌సీ, ఎస్‌టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని పోలీస్ కేసులకు భయపడేది లేదని తమ కార్యకర్తల జోలికి వస్తే సహించబోమని వారు స్పష్టం చేశారు. ఈసమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవరాజుగౌడ్, ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న భారీ వర్షాలతో శామీర్‌పేట పెద్ద చెరువు అలుగులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** శామీర్‌పేట పెద్ద చెరువు ఈ ఏటా రెండవ సారి భారీ వర్షాలతో నిండి అలుగులు పారుతున్నాయి. శామీర్‌పేట పెద్ద చెరువు గత నెలలోనే భారీ వర్షాలతో నిండి అలుగులు వెళ్లిన సంగతి తెలిసిందే. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రెండవ సారి చెరువు నిండి అలుగులు పారుతున్నాయి. దీంతో శామీర్‌పేట మండల రైతాంగం, గ్రామాల ప్రజలు ఈ పెద్ద చెరువు నిండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్‌రహదారికి పక్కనే శామీర్‌పేట పెద్ద చెరువు ఉండి చెరువు నిండుకుండలా కనిపించి అందరిని జలకళతో ఆకట్టుకుంటుంది. శామీర్‌పేట పెద్ద చెరువు నిండటంతో పర్యాటకులు, విహారయాత్రీకుల రాక కూడ మరింత పెరగనుంది. చెరువు మరోసారి నిండటంతో శామీర్‌పేట ఉమ్మడి మండల గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బస్టాండ్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో బస్టాండ్ ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఆర్టీసీ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ ఆర్ఎం కృపాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, చెంగిచెర్ల డిపో మేనేజర్ కె.కవిత, ఘట్‌కేసర్ మున్సిపల్ సిబ్బంది రైల్వేగేటు సమీపంలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఎదురుగా బస్సుల రద్దీ ఎక్కువగా ఉండగా బస్సులు ఆపడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతుందని వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. జిల్లా సర్వీస్ బస్సులు వరంగల్, హనుమకొండ, జనగాం, యాదగిరిగుట్టకు వెళ్లే బస్సులతో పాటు సిటీ, సబర్బన్ ఆర్డినరీ బస్సులు నిలిపేందుకు స్థలం సరిపోకపోవడంతో మరో చోట బస్టాండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సు ఎక్కి వెళ్లడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1993-1994పదవతరగతి బ్యాచ్ వారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. సుమారు 80మంది వరకు పూర్వ విద్యార్థులు పాల్గొని తమ 30సంవత్సరాల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. పదవతరగతి 1993-1994బ్యాచ్ పూర్వ విద్యార్థుల గుర్తుగ ఆ పాఠశాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కూర్చోవటానికి పర్నిచరు, కుర్చీలను సుమారు ఒక లక్షా50వేల రూపాయల విలువ చేసే వాటిని విలువైన వస్తువులను బహుమతిగా అందజేశారు. వీటితో పాటు బడి గంటను కూడ వారు అందించారు. తమ తోటి విద్యార్థులు కొందరు ఆకస్మికంగ మరణం పట్ల శ్రద్ధాంజలి ఘటించి ఆర్థికంగ ఉన్న వారు ఆర్థిక సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రాజేశ్, వీరస్వామి, మల్లేశ్‌ల బాధితుల కుటుంబాలకు పది వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెంకటరాంరెడ్డి, బాపురెడ్డి, విజయ్‌కుమార్, యశోద, వసంతకుమారి, లీలావతి, మల్లారెడ్డి, హనుమంతరావు, నర్సింహ్మారెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు స్వరూపరాణిలు పాల్గొన్నారు. నాటి గురువులను వారు ఘనంగ సన్మానించారు. దేవరయాంజాల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగ జరుపుకున్నారు

## 15న భారతీయ వాయుసేన క్లరికల్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**మేడ్చల్ జిల్లాప్రతినిధి సెప్టెంబరు 5, ప్రభాతవార్త**
ఈ నెల 15వ తేదీన భారతీయ వాయుసేన క్లరికల్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని, జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆయన పేర్కొంటూ భారతీయ వాయుసేనలో అగ్నిపథ్ స్కీమ్‌లో క్లరికల్ ఉద్యోగాల భర్తికి ఈ నెల 15వ తేదీన డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఓపెన్ డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన యువతకు మాత్రమేనని అన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌లో సెలక్షన్ అయిన అభ్యర్థులకు నాలుగు సంవత్సరాల తరువాత 25శాతం మందికి వాయుసేనలో ప్రేరణ కింద తిరిగి కొనసాగించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఈ నెల 15న భేగంపేట్‌లోని ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిర్‌ఫోర్సు స్టేషన్‌లో జరిగే డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి విద్యార్హతల ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు. పోస్టింగ్ జాబ్ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్ అగ్నిపథ్‌వాయు ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ, లయన్స్‌క్లబ్ సభ్యులు


ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు.

**కొడంగల్ పట్టణలో..**
**కొడంగల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** సమాజంలో విద్యార్థులకు దశదిశ నిర్దేశంతో వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని కొడంగల్ ఎంపిపి, లయన్స్‌క్లబ్ సభ్యులు ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో నియోజకవర్గంలోని 8 మంది ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ అద్వర్యంలో పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, దుద్యాల మండలాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు కొడంగల్ మండలంలో కే.శ్యామలమ్మ(హెచ్ఎం రావులపల్లి), టీ.రాములు(హెచ్ఎం జీసీపీఎస్ కొడంగల్), బొంరాస్‌పేట్ మండలంలో ఎం.శ్రీనివాస్(హెచ్ఎం మదన్‌పల్లి తండా), బీ.శ్రీనివాసులు(హెచ్ఎం జానకంపల్లి), దుద్యాల మండలంలో కె.ఎం.సంపత్ కుమార్ (యూపీఎస్ ఈర్లపల్లి), శ్రావణీకుమారి(దుద్యాల్), దౌల్తాబాద్ మండలంలో రవి(ఎస్ఏ.జడ్పీహెచ్ఎస్ గోకఫస్లబాద్)ఏ.పవన్‌కుమార్ (ఎస్‌జీటీ చంద్రకల్)లతో పాటు ఎంఈఓ రాంరెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తితో రాష్ట్రపతిగా ఎంపికై దేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉద్యోగ రీత్యా కాకుండా సేవా భావంతో ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం రానురాను ఉపాధ్యాయుల పట్ల సమాజంలో గౌరవం సన్నగిల్లే అవకాశం ఉందని వివరించారు. సమావేశంలో ఎంపిడివో పాండు, ఎంఈఓ రాంరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి దాసప్పయా దవ్, దామోదర్‌రెడ్డి, లోకూర్తి జయతీర్థాచారి, మురారి వశిష్ట, శ్రీనివాస్‌గౌడ్, టీ.రాములు, పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మాజీ జడ్పీటిసి భాస్కర్, మున్సిపల్ కోఅప్షన్ సభ్యులు మునీర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. అనంద్‌రావ్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిధిలో ...**
సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలతో పాటు మండల పరిధిలోని అంగడిరైచూర్, ఊడిమేశ్వరం, చిట్లపల్లి, రుద్రారం, హస్నాబాద్ తదితర గ్రామాల్లోని పాఠశాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి జయంతి వేడుకలను విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో..**
**బొంరాస్‌పేట్, సెప్టెంబర్5, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను మండల విద్యావనరుల కేంద్రం అవరణలో, రైయిన్ బో పాఠశాలలో ఉపాధ్యాయులు అయన విగ్రహంకు పూలమాలవేసి నివాళులర్పించి ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు విద్యార్థులలో క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించి వారిని రేపటితరాన్ని ముందంజలో ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనది జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వత గురువుకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎచ్ఎం పాపిరెడ్డి, టీపివి రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్, మండల అధ్యక్షులు గౌరారం గోపాల్, బాకారం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రాఘవేందర్ యాదవ్, వెంకటేషం, శ్రీనివాస్, మహేశ్వరీ, రాహుల్, ఖలీల్, హైమద్, అన్వర్, శ్యామ్, పార్వతి, స్వరూప, శ్వేత, కవిత, యాదమ్మ, శ్రీవాణి, నవనీత, సన, సామ్రిన్, తదితరులు పాల్గొన్నారు.

**కీసర మండలంలో...**
**కీసర, సెప్టెంబరు5, ప్రభాతవార్త:** విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేది ఉపాధ్యాయులే అని ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వత్సల దేవి, వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి ఎంపిటిసిలు వెంకట్‌రెడ్డి, మంచాల కిరణ్ జ్యోతి, సర్పంచ్‌లు పెంటయ్య, ధర్మేందర్,, పుట్ట రాజు ముదిరాజు, ఎంఈఓ శశిధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, పిఆర్‌టియు మండల అధ్యక్షులు విట్టల్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యాయులు వెంకటేశం ,బాలక్రిష్ణ,, వెంకట్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, జ్యోత్స్న, మంజుల పాల్గొన్నారు.

**నాగారం సెరినిటి పాఠశాలలో..**
ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని నాగారం సెరినిటి పాఠశాల కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధక్రిష్ణ 136 జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


సర్వేపల్లి రాధక్రిష్ణ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపిపి ఇందిర లక్ష్మీనారాయణ


శామీర్‌పేటలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట మండలంలో..**
**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయవృత్తికి గుర్తింపును తెచ్చిన మహనీయుడు అని అన్నారు. ఉపాధ్యాయుని నుంచి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవులకు ఎదిగిన గొప్ప నాయకులు అని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగ జరుపుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, ప్రవీణ్, నర్లకుమార్ యాదవ్, మధుయాదవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు

- విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది
- విద్యారంగంలో పెను మార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దీ
- రోల్ మోడల్‌గా తెలంగాణ గురుకులాలు
- భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి
- ద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి


ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మంత్రి, తదితరులు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏరానపటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమమునకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా విద్యా నేర్పే గురువులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా (203) మంది ఉపాధ్యాయులను సన్మానించారు. రంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ... దేశంలో ఎంతో మంది ఉపాధ్యాయులు అనేక గొప్ప గొప్ప పదవులను అధిరోహించిన వారు ఉన్నారని, అందులో సర్వేపల్లి రాధాకృష్ణ ముఖ్యులని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలకు ఓర్చుకొని చదివి, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవినీ అలంకరించి సేవ చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. స్వార్థాన్ని విడిచి అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు. పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నారని మంత్రి అన్నారు. కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు దూరదర్శన్ ద్వార విద్యను బోధించారని, తొలిమెట్టు కార్యక్రమం ద్వార విద్యార్థులకు సులభంగా విద్యను బోధన చేయడం వల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతైనా ఉందని అన్నారు మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వార పాటశాలల్లో 12 రకాల మౌళిక సదుపాయాలు, మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. డ్యూయల్ డెస్క్ బెంచ్‌లు, గ్రీన్ బోర్డులు, విద్యుదీకరణ, టాయిలెట్స్ నిర్మాణం, కిచెన్ గదులు నిర్మాణం. తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా వారి ప్రయత్నాల ద్వారా అజ్ఞానం నీడను తొలగించి పండిత సమాజాన్ని నిర్మించడంలో వారు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పుతూ, రేపటి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అనే సూక్తి తల్లిదండ్రులు తర్వాత గురువుకున్న ప్రాధాన్యతను తెలియ చేస్తుందన్నారు. తెలంగాన ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమానికి,, అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ హరీష్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అనిత హరినాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుసీందర్ రావు, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, జైపాల్‌యాదవ్, ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత అంజయ్య యాదవ్ హ్యాట్రిక్ ఖాయం

-ధీమా వ్యక్తం చేసిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు


మండలాభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెబుతున్న సర్పంచ్‌లు

**నందిగామ సెప్టెంబర్5,ప్రభాతవార్త :** అణుక్షణం నియోజకవర్గం అభివృద్ధి కాంక్షించే ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి మంత్రికావడం ఖాయమని నర్సప్పగూడ సర్పంచ్ గొవిందు అశోక్,ఈదులపల్లి సర్పంచ్ స్వామిలు,ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే గర్వకారణం అని ,తెలంగాణ సిఎం కెసిఆర్ అండదండలతో ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు.నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేయించడం గర్వకారణమన్నారు.భరతమాతకు మణిహారంగా ,తెలంగాణ హరితహారం ఆకుపచ్చని వనాలను తలపించేలా వృక్ష సంపద గణనీయంగా పెరిగిందన్నారు.నందిగామ మండలంలోని అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల మంజూరు చేయించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గత 9 ఏళ్లలో సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేకు నాల్గోసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులను జ్ఞానమార్గం వైపు నడిపేవారే గురువులు

-ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పివైస్ ఛైర్మన్

**నందిగామ సెప్టెంబర్5,ప్రభాతవార్త :** సమాజానికి,దేశానికి ఉపయోగపడే మేధావులను,విద్యావంతులను తయారు చేయడం వెనక ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని అలాంటి గురువులను పూజించటం పూర్వజన్మ సుకృతమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఓ శాస్త్రవేత్తగా,డాక్టర్,ఇంజనీర్,న్యాయవాది,ప్రజాప్రతినిధితో పాటు వివిధ రంగాలలో ప్రతి ఒక్కరూ రాణిస్తున్నారంటే వెనకాల విద్యాబోదన చేసిన గురువుల పాత్రను గుర్తు చేసుకోవాలన్నారు.ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన రాధాకృష్ణన్ సేవలను ,ఆశయాలు,ఆదర్శాలను ముందుకు తీసికెళ్లాల్సిన అవసరం నేటి సమాజంలో ఉపాధ్యాయులు,విద్యార్థులపై ఎంతైనా ఉందన్నారు.కృషి,పట్టుదల,ఆత్మవిశ్వాసంతో రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి అందరికి ఆదర్శప్రాయుడని చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ అన్నారు.

# మోడీ హయాంలో దళితులకు రక్షణ కరువైంది

-వంద రోజుల కష్టపడితే అధికారం మనదే
-జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ


నందిగామలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న కొమ్ము కృష్ణ

**నందిగామ సెప్టెంబర్5,ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా దళితులు,గిరిజనులపైనా దాడులు,అవమానాలు,ఆరాచకాలు అత్యాచారాలు పెరిగిపోయాయని,అసెంబ్లీ ఎన్నికలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వందరోజులు కష్టపడితే అధికారం మన సొంతం అవుతుందని రంగారెడ్డి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు, నందిగామ ఎంపిటిసి–2 కొమ్ము కృష్ణ అన్నారు.మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు...బిజెపి–బిఆర్ఎస్ ప్రభుత్వాలు దొందుదొందేనన్నారు.కేంద్రంలో మోడీ,రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రభుత్వాలు ఏర్పడ్డాక ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు.మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం,అత్యాచారం చేయడం మోడి ప్రభుత్వంలో మాయని మచ్చని పేర్కొన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో యువతకు కావాల్సిన ఉద్యోగాల్లో గాని,విద్యావిషయంలో గాని దళిత సాధికారత,మహిళా సాధికారత విషయంలో గాని వెనకబడిన వర్గాలకు చేసింది. ఎమిలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనతో ప్రజల సొమ్మును వెనకేసుకుంటున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు చెబుతూ ప్రజలను చైతన్యపరచాలని బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు న్యాయం జరగలేదని బీఆర్ఎస్–బిజెపి ఒక్కటేనని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో అస్తవ్యస్థమైన కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపైకి తెచ్చి పార్టీకి పూర్వవైభవం తెచ్చి బలమైన శక్తిగా తీర్చిదిద్దుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌ను రానున్న 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కనివిని ఎరుగని రీతిలో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని ,కాంగ్రెస్ నాయకులు బి.జంగయ్య గౌడ్,సి.నర్సింలు,జిల్లెల మనోజ్‌రెడ్డి,పిట్టెల రాములు,ఆనందం,ఉమ్మెంతాల అంతయ్యలు ఉన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న తీగల కృష్ణారెడ్డి


మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** మహేశ్వరం నియోజకజవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ, సూరంగుట్ట శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 40వ వార్షికోత్సవ బోనాలు, కళ్యాణోత్సవంలో మంగళవారం మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అభివృద్ధికమిటీ, అర్చకులు మాజీ ఎమ్మెల్యేను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు వేద మంత్రోచ్చరణలతో దీవించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచి జిల్లెల్ల లక్ష్మయ్య, మాజీ సర్పంచులు బాట సురేష్,, బోద జయపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేష్, ఉప్పునూంతల శ్రీనివాస్, ఆలయ కమిటీ ఛైర్మన్ రత్నం, కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాగేశ్వర్‌గౌడ్, నవీన్, నర్సింహ్మా, శేఖర్‌రెడ్డి, శివకుమార్, ఆంజనేయులు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

- హాజరైన కలెక్టర్ హరీష్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గంకు సంబంధించిన ఇరిగేషన్, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరీష్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై అధికారులతో పలు అభివృద్ధిపనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పనులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇబ్రహింపట్నం, కందుకూరు ఆర్డీఓలు హయత్‌నగర్, సరూర్‌నగర్ తహసీల్దార్లు, కాలనీ ప్రతినిధులు, సంంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ముస్సిపాలిటిలో నమోదైన దొంగ ఓట్లను తొలగించాలి : బిజెపి


దొంగ ఓట్లపైన చర్యలు తీసుకోవాలని కోరుతు కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

**కందుకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో దొంగ ఓట్ల నమోదుపైన చర్యలు తీసుకుని ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతు బిజెపి ప్రతినిది బృందం కందుకూరు అర్డీఓ సూరజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం జిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ నాయకత్వంలో పలువురు బిజెపి నాయకులు అర్డీఓ ను కలిశారు. ఈ సందర్బంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతు నియోజకవర్గం పరిదిలోని జల్‌పల్లి మున్సిపాలిటిలో వెల సంఖ్యలో దొంగోట్లు నమోదైనాయనిఖాలీగా ఉన్న ఇండ్లలోను ఖాళీ ప్లాట్ల పేరున సహితం ఓటర్లు ఉన్నట్లు నమోదైనాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వలననే ఈ అక్రమాలకు తెరలేపిందని వారు ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు తగుచర్యలు తీసుకుని నియోజకవర్గం పరిదిలో దొంగోట్ల ను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అర్డీఓ సానుకూలంగా స్పందించారని పరిశీలన చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయమై బిజెపి పార్టీ అధిష్టానం దృష్టికి, ఎలక్షన్ కమీషన్ దృష్టికి తీసుకు వెల్లడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంద పాండు, బాలరాజ్, నర్సింహ్మారెడ్డి, లక్ష్మన్, రాజమోనిరాజు, వెంకట్‌రెడ్డి, భూమిరెడ్డి, దయాకర్‌రెడ్డి,బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్న కొండకల్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజశేఖర్‌కు సన్మానం


మండల ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు ధనుంజయ్.

**శంకర్‌పల్లి మండలం...**

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును అందుకున్న కొండకల్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజశేఖర్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశీందర్‌రావులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఇటువంటి ఉత్తమ అవార్డులను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలం...**

**కడ్తాల్,సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులను సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడ్తాల్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విజయ, చంద్రమోహన్, సుశీల, ఇదిర, శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులకు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అభిప్రాయపడ్డారు. విద్యాశాఖకు విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం అవార్డులు అందజేస్తోందన్నారు. అవార్డు వస్తే ఉపాధ్యాయుల బాధ్యత పెరుగుతుందని అన్నారు. నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు పద్మ, మల్లయ్య పాల్గొన్నారు.

**మహేశ్వర మండలం..**

**మహేశ్వరం, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) :** నవంబర్ 2019లో మహేశ్వరం మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి విద్యాశాఖ మంత్రి గారి సహకారంతో సుమారు 5 కోట్ల నిధులతో కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పూర్తిస్థాయిలో పాఠశాల భవన నిర్మాణం, ప్రహరీ గోడ బాలికల వసతి గృహ నిర్మాణం, డిజిటల్ లాబ్స్, గూగుల్ క్రోమ్ లాబ్‌ల ఏర్పాటు, హెచ్‌ఎండీఏ నిధులతో పాఠశాల ఆవరణ సుందరీకరణ వంటి మౌళిక వసతులతో పాటు 2022వ సంవత్సరంలో 6గురు విద్యార్థులకు బాసర ట్రిపుల్‌ఐటీ, 2021, 22,23 సంవత్సరాలలో 35 మంది విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్స్ మోడల్ స్కూల్ మహేశ్వరం విద్యార్థులతో సాధింపచేయడంలో ధనుంజయ్ కఠోర శ్రమకు నిదర్శనం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనుంజయ్ మాట్లాడుతూ... రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గౌరవ విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి తదితరుల చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా బాధ్యతను మరింత గుర్తు చేసిందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అనంతరం మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్, జేడీ సరోజినిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానం



**తలకొండపల్లి సెప్టెంబర్5,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శిక్షణ పొందిన 64 మంది సబ్ ఇన్స్‌పెక్టర్ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులను మంగళవారం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే ఎంతటి శక్తినైన పొందవచ్చని ఈ ఫలితాలే దానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.విద్యార్థులు చిన్నప్పటి నుండే ఒక ఆశయం ,సంకల్పం పెట్టుకొని కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు.సబ్ ఇన్స్‌పెక్టర్ ఉద్యోగాలు సాధించిన యువతకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఎంతటి స్థానాన్ని పొందిన పుట్టిన గడ్డకు కన్నా తల్లిదండ్రుల పట్ల గౌరవం మర్యాదలు ఉండాలని వారిని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఆర్మీ పొందర్ ,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,హనుమాన్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, చుక్కాపూర్,మాజీ ఎంపిటిసి యాదయ్య,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల ఆఖిల్,తావుర్య నాయక్,రిజినికాంత్,రవి,తిరుపతి,పాల్గొన్నారు.

## మండలంలో కురుస్తున్న వర్షం


వర్షపు నీటితో ప్రమాదకరంగా పారుతున్న గుర్రంపల్లి వాగు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 5,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరితి లేకుండ వర్షం కురుస్తుంది. తుఫాన్ ప్రభావంతో మండలంలో వర్షం కురుస్తుంది. దీంతో మండలంలోని ఆయా గ్రామాల్లో గల చెరువులు కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. వాగులు పొర్లి పారుతు న్నాయి. ప్రమాధ కరంగ పారుతున్న వాగులను ప్రజలు దాటవద్దని మండల అధికారులు హెచ్చరికలు జారి చేస్తున్నారు. వర్షపు నీటి ప్రభావం తగ్గిన తరువాత వాగులు దాటాలని వారు ప్రజలకు తెలుపుతున్నారు. మండలంలో 54.0 ఎంఎం రేన్ పాల్ నమోదు అయినట్లు తహసీల్దారు విజయ్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడ కూడ ఆస్థి నష్టం. పంట నష్టం జరగలేదని ఆయన పెర్కోన్నారు.

## తాత్కలిక ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

**షాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని మహాత్మాజ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాల, కళాశాల మొగిలిగిద్ద, కేరెల్లి బాలికల పాఠశాలలో బోధించుటకు తాత్కాలిక ప్రాతిపదికన సంబంధిత సబ్జెక్టుల్లో మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ యాదయ్యగౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో బీఈడీ, పీజీ పూర్తి చేసి ఉండాలని, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బాటనీ, జులాజీ సబ్జెక్టులు బోధించుటకు అభ్యర్థులు కావాలన్నారు. అభ్యర్థుల నియామాకాలు డెమో, ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు సంబంధిత ధృవీకరణ పత్రాలతో కైట్ ఇంజనీరింగ్ కళాశాల షాబాద్‌లో సంప్రదించాలని కోరారు. వివరాలకు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పి.భార్గవి 9959738933కు సంప్రదించాలని సూచించారు.

## భారీ వర్షానికి పొంగిన వాగులు,వంకలు


ఈసీ వాగు పొంగడంతో అమ్డాపూర్ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలు

**మొయినాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి, సోమవారం నుండి కురుస్తున్నటువంటి వర్షాలతో మొయినాబాద్ మండలంలోని ఈసీ,వాగు, మూసి వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి, అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో, చెరువులు, వాగులు మత్తడి దుంకాయి, వర్షం కారణంగా ప్రజలు భయటికి ఎక్కువగా రాకుండా ఇంట్లోనే ఉండి పోయారు, మంగళవారం కురిసి వర్షానికి మొయినాబాద్ బీజాపూర్ రహదారి నిర్మానుషంగా ఎలాంటి వాహనాల రద్దిలేకుండా ఉంది, మండలంలోని అమ్డాపూర్ గ్రామంలో ఈసీ వాగు రావడంతో రైతుల పంట పొలాలు నీట మునిగాయి, పూర్తిగా పంటలు నీట మునిగి చెరువును తలపించేలా నీరు ప్రవహించింది, దాదాపు మధ్యాహన సమయానికి వర్షం శాంతించడంతో పొంగిన వాగులను, మత్తడి దుంకుతున్న చెరువులను చూడానికి పెద్దఎత్తున ప్రజలు తరలివెల్లారు, పంటలు మునిగిన రైతుల గోడు మాటల్లో చెప్పలేకుండా, పోయింది, పంట చేతిలోకి వస్తుందన ధైర్యం కోల్పాయి, దికుతోచ్చని పరిస్థితిలో ఉన్నారు, అమ్డాపూర్ గ్రామ రెవెన్యూలో నీట మునిగిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.


వర్షానికి ఎలాంటి వాహనాలు లేక నిర్మానుషంగా మారిన బీజాపూర్ రహదారి

## ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సిఐటియు


మండల వైద్యాధికారిని కలిసి వినతి పత్రాన్ని అందిస్తున్న ఆశావర్కర్లు సిఐటియు నాయకులు

**కందుకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** గ్రామాలలో పనిచేస్తున్న అశావర్కర్ల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలనిడిమాండ్ చేస్తు అశావర్కర్లు మండల వైద్యాధికారిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ర్యాలీగా బలయలుదేరి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని దర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు డిమాండ్‌ల తోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రజా రోగ్య పరిరక్షణలో అశావర్కర్ల సేవలు అనిర్వచనీయమైనవన్నారు. కరోనా కష్ట కాలంలో అశావర్కర్లు ప్రాణాలను పనంగా పెట్టికుటుంబాలను వదిలి ప్రజలకు సేవలు అందించారన్నారు. వీరి సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చాలనివారు డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వడం జరుగు తుందని ప్రకటించారని దాని ప్రకారం అశావర్కర్లకు అవకాశం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హమీఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అశావర్కర్లకు ఫిక్స్‌డ్ జీతం ప్రకటిస్తు ఉద్యోగులుగాఅవకాశం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ. పిఎఫ్ సౌకర్యాలతోపాటు వారికి రూ 10 లక్షల రూపాలయ భీమా సౌకర్యం కల్పించాలని అధికారుల వేదింపులను అపాలని పనిభారాన్ని తగించాలని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ లలను ప్రభుత్వం ముందుంచారు. డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌తో ఈనెల 10 వతేదీవరకు నిరీక్షిస్తామని ప్రభుత్వం తాత్సారం చేస్తే ఈనెల 11 న చలో కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ తో పాటు అశావర్కర్లు జయసుద, ముంతాజ్ అప్రోచ్, సురేఖ, బాలమని, హేమల త, అనిత, శ్రీలత, తదితరలు పాల్గొన్నారు.

## తల్లితండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో సహాయం

**దోమ.సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ఆడపిల్లల తల్లితండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో సహాయపడుతుందని పర్గి ఎమ్మెల్లే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు దోమలో మండల పరిదిలోని ఆయా గ్రామాలలోని కూతురు పెళ్ళి చేసిన తల్లితండ్రులకు కళ్యాణలక్ష్మి పథకం,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరు అయిన 77 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజలందరు అభివృద్ది చెందాలని ఆయన ఆకాంక్షఅని అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్దిలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.వచ్చె ఎన్నికల్లో మరోసారి కేసిఆర్‌కు అవకాశం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో దోమ యంపిపి అనుసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి, తహసిల్‌దార్ పురుషోత్తం,వైస్‌యంపిపి మల్లేశం,దోమ సర్పంచ్ రాజి రెడ్డి, మండల రైతుసమన్వయ అద్యక్షులు లక్ష్మయ్య,కోఆప్షన్ ఖాజపాషా, మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్,ఆర్ఐ లింగం,సర్పంచులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**దోమ.సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది పనులు చూసి పార్టీలో చేరడం సంతోషకరమని పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం నాడు దోమ మండల పరిదిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో పర్గిలోని తమ నివాసంలో కలిసి బిఆర్ఎస్‌పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో దోమ జడ్‌పిటిసి నాగిరెడ్డి,రుక్మయ్యగౌడ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

